క్లుప్తంగా

పేదింటి పిల్లలకు కొత్త దుస్తులు, మిఠాయిలు

జిల్లా దిశ డీఎస్పీ మురళీమోహన్, సిబ్బంది వినూత్న కార్యక్రమం



పేదింటి పిల్లల మధ్య జిల్లా దిశ డీఎస్పీ మురళీమోహన్, సిబ్బంది

అమలాపురం టౌన్: దీపావళి పండగ ముందే పేదింటి పిల్లల వద్దకు జిల్లా దిశ డీఎస్పీ సుంకర మురళీమోహన్ తన సిబ్బందితో వెళ్లి వారికి కొత్త దుస్తులు, మిఠాయిలు అందించారు. మండపేట పట్టణ శివార్లలో తాత్కాలిక గుడిసెల్లో జీవించే పేదల కుటుంబాల వద్దకు శుక్రవారం ఆయన స్వయంగా వెళ్లారు. ఎస్పీ సుసరాపు శ్రీధర్ ఆలోచన మేరకు ఏఎస్పీ ఎస్.ఖాదర్ బాషా పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పిల్లలతో ముచ్చటించి దీపావళి పండగకు కొత్త దుస్తులు ధరించి ఆనందంగా జరుపుకోవాలని దీవించారు. టపాసుల కాల్చే విషయంలో పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వవద్దని ఆ కుటుంబాలకు డీఎస్పీ అవగాహన కల్పించారు.

ద్రాక్షారామలో చెకుముకి పరీక్షలు

రామచంద్రపురం రూరల్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ద్రాక్షారామ జెడ్పీ హైస్కూల్ ఆవరణలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండలంలోని 17 పాఠశాలల నుంచి 1,250 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరైనట్లు పోటీల కన్వీనర్ రెడ్డి రాజశేఖర్ తెలిపారు.

తోటపేటలో 'స్వచ్ఛత-మన బాధ్యత'



తోటపేటలో మొక్కను నాటుతున్న ఎంపీపీ భవాని, జెడ్పీటీసీ వెంకటేశ్వరరావు తదితరులు

రామచంద్రపురం రూరల్: జగనన్న స్వచ్ఛ సంకల్పం సాధించడంలో భాగంగా రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఇచ్చిన స్ఫూర్తితో నిర్వహిస్తున్న స్వచ్ఛత-మన బాధ్యత కార్యక్రమంలో శుక్రవారం తోటపేట గ్రామంలో నిర్వహించారు. రోడ్లపై చెత్త తొలగింపు, ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలను తొలగించే పనులు చేపట్టారు. డ్రైన్లు శుభ్రం చేశారు. జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీ శాకా బాబీ, నాయకులు చల్లా బుజ్జి, కోట వాసు, కోరపు శ్రీను, కాటే శ్రీను, ఆచంటి వేణి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతలో భాగస్వాములు కావాలి

కె.గంగవరం: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎంపీపీ పంపన నాగమణి అన్నారు. అముజూరు, శేరిలంక గ్రామాల్లో శుక్రవారం స్వచ్ఛత మనందరి బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. తొలుత ప్రజాప్రతినిధులు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఇళ్లల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను భద్రపరిచి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నానాపరపు కల్యాణి శ్రీనివాస్, జెడ్పీటీసీ ఓబులనేని శ్రీవరలక్ష్మి, కన్వీనర్ పెంకే రవిచంద్ర, గెద్దాడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత మన బాధ్యతతో గ్రామాలు పరిశుభ్రం



మతుకుమిల్లిలో మొక్కను నాటుతున్న ఏసురాజు, ఇతర నేతలు

కాజులూరు: రామచంద్రపురం నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛత మన బాధ్యత' కార్యక్రమంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడుతోందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుబ్బల ఏసురాజు అన్నారు. శుక్రవారం మతుకుమిల్లిలో సర్పంచ్ పెట్టా వీరనాయుడు ఆధ్వర్యంలో అధికారులు, నాయకులు ఈ కార్యక్రమం నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులు, ఉపాధి హామీ కూలీలు గ్రామంలో చెత్తకుప్పలు, పిచ్చిమొక్కలను తొలగించారు. నాయకులు, అధికారులు శ్రమదానం చేసి వీధులను శుభ్రం చేశారు. అనంతరం పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు, పార్టీ గ్రామ కమిటీ చైర్మన్ కాకి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యూనియన్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం

రాయవరం: యూనియన్ బ్యాంక్ వెదురుపాక శాఖలో సంస్థ 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని బ్యాంక్ మేనేజర్ లొల్ల మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బ్రాంచి మేనేజర్ మహేష్, అసిస్టెంట్ మేనేజర్ నాగబాబు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని చెప్పారు. చిన్న వ్యాపారాల కోసం మహిళలు తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తే, మరిన్ని రుణాలు పొందవచ్చని చెప్పారు. ముందుగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో కేక్ కట్ చేయించారు.

అన్నదాన ప్రభువే..

- అయ్యప్ప స్వాములకు అన్నదాన శిబిరాలు
- ముందుకు వస్తున్న దాతలు
- మండపేటలో రోజుకు 1,500 మందికి పైగా భిక్ష

మండపేట: అయ్యప్పస్వామిని నియమ నిష్ఠలతో కొలుస్తారు. మణికంఠుని మాలధారులకు భిక్ష ఏర్పాటు చేయడం తమ భాగ్యంగా భావిస్తారు. మండపేటలో రెండు సేవా సంస్థల ద్వారా దాతలు భిక్ష ఏర్పాటు చేస్తున్నారు. రోజుకు 1,500 పైగా స్వాములకు అన్నదానం చేస్తూ శబరిగిరీశుని సేవలో తరిస్తున్నారు.

స్వాముల ఆహార విషయంలోను నియమాలు అత్యంత కఠినంగా ఉంటాయి. నిర్ణీత వేళల్లో మాత్రమే ఆహారం తీసుకుంటారు. బయట షాపులు, హోటళ్లలో లభించే ఏ ఆహార పదార్థాన్ని ముట్టరు. కనీసం బయట మంచినీళ్లు కూడా తాగరు. తప్పనిసరిగా మడితో వండిన ఆహార పదార్థాలనే భుజిస్తారు. కొందరికి ఇళ్ల వద్ద ప్రతిరోజు ఉదయం, సాయంత్రం స్నానం ఆచరించి వంట చేసే వీలుండదు. ఈ నేపథ్యంలో మాలధారులు బృందాలుగా ఏర్పడి ఒక చోట పీఠం ఏర్పాటు చేసుకుని అక్కడే వంట చేసుకుంటుంటారు. మాజీ ఎమ్మెల్యే దివంగత వీవీఎస్ఎస్ చౌదరి ఆధ్వర్యంలో మండపేటలో 1983లో ఆలయ నిర్మాణం అనంతరం స్వాములకు భిక్ష ఇబ్బందులు తొలగిపోయాయి. ఆలయం వద్దనే ప్రత్యేకంగా డైనింగ్ హాల్‌ను నిర్మించారు. వీవీఎస్ఎస్ చౌదరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏటా మండల దీక్ష నుంచి మకర జ్యోతి వరకూ దాదాపు మూడున్నర నెలల పాటు స్వాములకు ఇక్కడ భిక్ష అందిస్తూ వస్తున్నారు. చౌదరి మనువడు, ఆలయ కమిటీ చైర్మన్ వి.సాయికుమార్ పర్యవేక్షణలో ఏటా మాదిరి విజయ దశమి నుంచి స్వాములకు ఆలయం వద్ద భిక్షను ప్రారంభించారు.



మండపేటలో భిక్ష చేస్తున్న అయ్యప్ప మాలధారులు

వేగుళ్ల సూర్యారావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో..

పట్టణానికి చెందిన వేగుళ్ల సూర్యారావు చారిటబుల్ ట్రస్టు చైర్మన్, పారిశ్రామికవేత్త వీవీవీఎస్ చౌదరి (మాధవిబాబు) ఆధ్వర్యంలో స్వాములు పూజ చేసేకునేందుకు పీఠం, అన్నదానం కోసం ఆలయం ఎదురుగా సొంత స్థలంలో ప్రత్యేకంగా విశాలమైన డైనింగ్ హాలుతో భవనాన్ని నిర్మించారు. 2018 నుంచి ఇక్కడ స్వాములకు ఉదయం వడి, మధ్యాహ్నం భిక్ష అందిస్తున్నారు. యథావిధిగా విజయదశమి నుంచి వడి, బిక్షలను ఈ ట్రస్టు ప్రారంభించింది.

రెండు శిబిరాల వద్ద రోజుకు మండపేట, పరిసర గ్రామాలకు చెందిన 1,500 మందికి పైగా మాలధారులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. అందుకోసం రోజుకు రూ.1.3 లక్షల పైగా వ్యయమవుతున్నట్లు అంచనా.

కార్తికమాసంలో స్వాముల సంఖ్య మరింత పెరగనుంది. అప్పుడప్పుడు దాతలు భిక్ష ఏర్పాటు చేస్తుండగా, అధిక శాతం రోజులు నిర్వాహకులే మొత్తం వ్యయాన్ని భరిస్తున్నారు. భిక్షకు ఇబ్బంది లేకపోవడంతో స్థానికంగా మాలధారులు ధరించే వారి సంఖ్య పెరుగుతోందని స్వాములు అంటున్నారు.

నియమ నిష్ఠలతో..



వీవీవీఎస్ చౌదరి ఫౌండేషన్, వేగుళ్ల సూర్యారావు ట్రస్టు ఆధ్వర్యంలో అత్యంత నియమనిష్ఠలతో స్వాములకు ప్రతిరోజు భిక్షలను అందిస్తున్నారు. మండపేట, పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో స్వాములు వచ్చి స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు.

– పిల్లా వీరబాబు, గురుస్వామి, మండపేట

స్వాముల సంఖ్య పెరిగింది



మండపేటలో అన్నదాన శిబిరాల వల్ల భిక్షకు ఇబ్బంది తొలగి ఏటా మాలధారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఈ ఏడాది మండపేట, పరిసర గ్రామాల నుంచి దాదాపు మూడు వేల మంది పైగా భక్తులు స్వామివారి మాలధారణ చేశారు.

– అయినవిల్లి రాజేష్, గురుస్వామి, మండపేట

జగనన్న పాలనలో దళారీ వ్యవస్థకు చెల్లుచీటి



సమావేశంలో మాట్లాడుతున్న గుత్తుల బుల్లిరాజు

కాజులూరు: రాష్ట్రంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, గత టీడీపీ ప్రభుత్వ హయాం నుంచి పాతుకుపోయిన దళారీ వ్యవస్థకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెల్లుచీటి పలికారని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గుత్తుల బుల్లిరాజు అన్నారు. గొల్లపాలెం ఆర్‌బీకేలో శుక్రవారం ఏఓ వి.అశోక్ అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సభ్యుల సమావేశం జరిగింది. గతంలో రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల ద్వారా విక్రయించేవారని, వారు ధరలో భారీ వ్యత్యాసాలు చూపించి రైతులను తీవ్రంగా మోసం చేసేవారని బుల్లిరాజు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి, 21 రోజుల వ్యవధిలో నగదు జమ చేసే పద్ధతితో రైతులను నిలువుదోపిడీ చేసే దళారులకు చుక్కెదురైందన్నారు. గ్రామాల్లో దాళ్వా వరి పంట కోత దశకు చేరిందని, మండలంలోని 23 ఆర్‌బీకేల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కరప ఏడీఏ కె.బాబురావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుబ్బల ఏసురాజు, తహసీల్దార్ బి.సాయిసత్యనారాయణ, గొల్లపాలెం, తణుకువాడ, కాజులూరు పీఏసీఎస్ చైర్మన్లు సత్తి శ్రీరామారెడ్డి, పితాని సుబ్రహ్మణ్యం, టేకుమూడి శ్రీను, ఆర్ఎంసీ వైస్ చైర్మన్ కాకతీయ రాజు, కొఠాని గణేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే పాలన

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- ద్వారపూడిలో గడప గడపకూ మన ప్రభుత్వం



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

మండపేట: గత పాలకులు ప్రకటనలకే పరిమితం చేసిన ప్రజల చెంతకు పాలనను వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలుచేసి చూపించారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. పథకాల కోసం పేదలు ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు, నాయకుల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఇంటికే వచ్చి అందిస్తున్నారన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ఈతకోట కిన్నెర, ఉప సర్పంచ్ తులా శేషారావు ఆధ్వర్యంలో శుక్రవారం ద్వారపూడి ఇందిరమ్మ కాలనీలో పర్యటించారు. సొసైటీ చైర్మన్ తులా శ్రీరంగారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు దంతులూరి శ్రీరామవర్మ తదితరులతో కలిసి ఇంటింటికీ వెళ్లి స్థానికులతో మమేకమయ్యారు. ఎలా ఉన్నారు? ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ద్వారా వారికి చేకూరిన లబ్ధిని వివరించారు. స్థానికులు చెప్పిన సమస్యలపై తన వెంట వచ్చిన ఎంపీడీఓ ఐ.రాజు, పంచాయతీ అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ తోట మీడియాతో మాట్లాడుతూ తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా ఎన్నికల వాగ్దానాలను తమ ప్రభుత్వం 99.5 శాతం నెరవేర్చిందని చెప్పారు. వైఎస్సార్ సీపీ నాయకులు పోతుల రాంబాబు, యరగతపు విజయ్, సత్తి సత్తిబాబు, పాలినాటి సత్యనారాయణ, పోతుల దుర్గాప్రసాద్, తోరం శ్రీనివాస్, సత్తి రాంబాబు, నామాల వెంకన్న, నామాల శ్రీనివాస్, తొంటాపు సత్తిపండు, మేకా మణి, గూడూరి సుబ్బరాజు, గాదంశెట్టి రాంబాబు, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికే మళ్లీ పట్టం కట్టాలి



కేశవరంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్, వీరబాబు తదితరులు

మండపేట: రాష్ట్ర ప్రయోజనాలు, పేదల అభ్యున్నతి కోసం సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో మరలా పట్టం కట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీపీ వుండమట్ల శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పిల్లా వీరబాబు పేర్కొన్నారు. కేశవరం సర్పంచ్ పెదపాటి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన సచివాలయం-1 పరిధిలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. సీఎం జగన్ పాలనలో పేదవర్గాల వారి జీవన ప్రమాణాలు ఎంతో మెరుగుపడ్డాయన్నారు. అనంతరం వీరబాబు అధ్యక్షతన మట్టావారి సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆర్‌బీకే మండల కమిటీ చైర్మన్ అన్నందేవుల చంద్రరావు, ఎంపీటీసీ అన్నందేవుల కృష్ణారావు, సొసైటీ చైర్మన్ ముక్కపాటి శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ బందెల సాయిరాం, పార్టీ నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, తుపాకుల ప్రసన్నకుమార్, అల్లంపల్లి కిశోర్, గండిమేను గోవింద్, మన్నే నారాయణమూర్తి, సలాది శివ, ఉండమట్ల నారాయుడు పాల్గొన్నారు.

కాలుష్య రహిత దీపావళికి సహకరించండి



ర్యాలీలో పాల్గొన్న చైర్‌పర్సన్ శ్రీదేవి తదితరులు

రామచంద్రపురం: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ కాలుష్య రహిత దీపావళికి సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి కోరారు. పురపాలక సంఘం పరిధిలో కొత్తూరులో జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా స్వచ్ఛ దీపావళి-శుభ దీపావళి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు స్థానికంగా తయారు చేసిన ప్రమిదలు వాడాలని, దీపావళిని కాలుష్య రహితంగా జరుపుకోవాలంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. వార్డు కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, డ్వాక్రా మహిళలు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

సంప్రదాయాలకు ప్రతీక దీపావళి

రామచంద్రపురం: సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా దీపావళి పండగను జరుపుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అన్నారు. పట్టణంలోని చింతపల్లి సూరన్న నగర్ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులు నిర్వహించిన దీపావళి వేడుకల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన దీపావళి బొమ్మలను తిలకించారు. పర్యావరణానికి హాని తలపెట్టకుండా దీపావళిని ఆనందంగా నిర్వహించుకోవాలని సూచించారు. రిటైర్డు హెచ్‌ఎం ఎం.ప్రసన్నకుమారి, హెచ్‌ఎం ఎం.మాధవ, ఉపాధ్యాయులు నాయుడు మాస్టారు, పీఎస్‌వీ రమణ, కేఆర్‌కే మూర్తి, వి.ఉదయభాస్కర్, సీహెచ్ శ్రీనివాస్, కట్టా శ్రీనివాస్, డి.శివప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని సన్‌షైన్ స్కూల్‌లో దీపావళి వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కపిలేశ్వరపురం: విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కపిలేశ్వరపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో పొన్నమండ మహాలక్ష్మి, కేతిన నవ్యశ్రీ, దొంగా కల్యాణి, కాదా మమత, ఆకుల థామస్ వర్షిణి, బాలుర విభాగంలో కుచ్చు సతీష్‌కుమార్ ఎంపికయ్యారు. వీరిని హెచ్‌ఎం వంగా శ్రీనివాస్, పీడీ గుబ్బల వేణుగోపాలరావు, పీఈటీ వాసంశెట్టి రవికుమార్ అభినందించారు.

పేదల కోసం జగనే మళ్లీ సీఎం కావాలి



కుడుపూరులో పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎంపీపీ నాగమణి, పార్టీ కన్వీనర్ తోకల శ్రీను



ద్రాక్షారామలో పథకాల బోర్డును ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు



దుగ్గుదుర్రు సభలో మాట్లాడుతున్న నాయకులు



కేదారిలంకలో సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న సర్పంచ్ వెంకటరెడ్డి

కె.గంగవరం: పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపర్చేందుకు మరలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ పంపన నాగమణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పెట్టా శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా కుడుపూరు గ్రామంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వచ్చేలా ఆశీర్వదించాలని కోరారు. తొలుత గ్రామంలో అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన ప్రచార బోర్డును ఎంపీడీఓ ఎన్.శ్రీనివాసరావు, సర్పంచ్ పిల్లి రాంబాబు, జెడ్పీటీసీ ఓబులనేని శ్రీవరలక్ష్మితో కలసి ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను పార్టీ నాయకులతో కలసి ఎగురవేశారు. సచివాలయాల మండల కన్వీనర్ తోకల శ్రీనివాస్, ఎంపీటీసీ కొప్పిశెట్టి లక్ష్మణ్, బీసీ నాయకులు పంపన సుబ్బారావు, సొసైటీ అధ్యక్షుడు మేడిశెట్టి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పారదర్శకతకు నిలువుటద్దం జగన్ పాలన

కపిలేశ్వరపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన పారదర్శకతకు నిలువుటద్దంగా ఉందని ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి అన్నారు. కేదారిలంకలో శుక్రవారం నిర్వహించిన 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మాట్లాడారు. గ్రామంలో చేపట్టిన సంక్షేమాన్ని నియోజకవర్గ సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు వీధి వెంకటరెడ్డి వివరించారు. ఎంపీటీసీ యర్రంశెట్టి నాగేశ్వరరావు, కార్యదర్శి సీహెచ్ నరసింహారావు, పీఏసీఎస్ చైర్మన్ మద్దింశెట్టి దొరబాబు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు పోలిశెట్టి గణేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చొరవతో గ్రామాభివృద్ధి సాగుతోందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను శాఖల వారీగా అధికారులు వివరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దుగ్గుదుర్రులో 'వై ఏపీ నీడ్స్ జగన్'

కాజులూరు: మండలంలోని దుగ్గుదుర్రులో శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ పోతు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సచివాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు గుబ్బల ఏసురాజు, ఎంపీపీ మాత భారతి, జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు తదితర నాయకులు పాల్గొని ప్రసంగించారు. సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం ఆవరణలో జరిగిన సభలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక గ్రామస్తులకు వివిధ పథకాల ద్వారా లభించిన లబ్ధిని వివరించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. వలంటీర్లతో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పనితీరును వివరించారు. అనంతరం పల్లె నిద్ర చేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోతురాజు బాబురావు, ఆర్ఎంసీ డైరెక్టర్ దంగేటి అరుణ్‌కుమార్, కుయ్యేరు సర్పంచ్ పిల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

రామచంద్రపురం రూరల్: గ్రామాల అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని రామచంద్రపురం మండల ఎంపీపీ అంబటి భవాని అన్నారు. మండలంలోని ద్రాక్షారామలో శుక్రవారం సాయంత్రం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కొత్తపల్లి అరుణ అధ్యక్షత వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నాలుగేళ్ల పాలనలో జగనన్న నిజం చేసి చూపించారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా నడుస్తున్న పాలన మళ్లీ కావాలంటే జగన్‌మోహన్ రెడ్డిని తిరిగి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిని, గ్రామస్తులకు చేకూరిన సంక్షేమ లబ్ధిని సర్పంచ్ అరుణ వివరించారు. పథకాల బోర్డును ఉపసర్పంచ్ పెన్నాడ బుచ్చిరాజు, జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు నరాల రాజ్యలక్ష్మి, శాకా బాబీ, మండల కోఆప్షన్ సభ్యుడు బాబ్జీ, ఏపీఐడీసీ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి టేకుమూడి సత్యనారాయణ కన్వీనర్లు డేగల వెంకటరమణ, పెచ్చెట్టి శంకరరావు, నక్కా నాగు, చాగంటి గంగాభవాని తదితరులతో కలసి ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు పలివెల నాగరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. ఇంటింటికీ తిరిగి పథకాలను, ప్రభుత్వ పనితీరును గ్రామస్తులకు వివరించారు. గ్రామ పెద్ద నరాల ఏడుకొండలు ఇంటి వద్ద రాత్రి బస చేశారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ రాజ్యం

రాయవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ రాజ్యం సాధ్యమని ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు పేర్కొన్నారు. మాచవరంలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం సర్పంచ్ కత్తుల సీతామహాలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల బోర్డును, అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీ సభ్యురాలు పలివెల శోభన, ఉప సర్పంచ్ పడాల వసంతకుమార్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లిడి రామారెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేడపాటి వెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్ తమలంపూడి సత్యనారాయణరెడ్డి, పీఎంసీ కమిటీ చైర్మన్ వెలగల అచ్యుతరామారెడ్డి, పడాల రాజారెడ్డి, పార్టీ నాయకులు పడాల శ్రీనివాసరెడ్డి, మేడపాటి బసివిరెడ్డి, కత్తుల అప్పారావు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా కొత్త వెలుగులు నిండాలి

ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: దీపావళి పండగ ప్రజలందరి జీవితాల్లో చీకట్లను పారదోలి, ప్రతి ఇంటా వెలుగులు నింపాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ ఎమ్మెల్యే దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండగ ప్రమోదమే తప్ప ప్రమాదం కారాదని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఆనందోత్సాహాలతో గడపాలని చెప్పారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, లక్ష్మీ కటాక్షంతో కళకళలాడాలని ఆకాంక్షించారు.

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రామ్‌కుమార్

మండపేట: పర్యావరణానికి పెనుముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్ కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం పట్టణంలో వీధి వ్యాపారుల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ దీపావళి అనంతరం ప్లాస్టిక్ నిషేధం అమలును మరింత కఠినతరం చేస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలపై జరిమానా విధిస్తామని చెప్పారు. వీధి వ్యాపారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం స్వానిధి, జగనన్న తోడు పథకాలను వివరించారు. రైతులు గ్రూపులుగా ఏర్పడితే ప్రభుత్వం రుణ సాయం అందిస్తుందని తెలిపారు. పట్టణ ఎస్సై అప్పారావు మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా కేపీ రోడ్డు, కలువపువ్వు సెంటర్, బస్టాండ్ తదితర రెడ్ జోన్ ప్రాంతాల్లో తోపుడు బండ్లు పెట్టరాదని సూచించారు. లేబర్ ఆఫీసర్ పద్మావతి మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు బీమా సాయం అందించేందుకు ఉచితంగా ప్రభుత్వం అమలుచేస్తున్న ఈశ్రమ్ పథకాన్ని వివరించారు. మెప్మా టీఈ అనంతలక్ష్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లావణ్య, స్ట్రీట్ వెండింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రామపాదుకల బంగారు కవచాలకు పూజలు



రామపాదుకల బంగారు కవచాలకు పూజలు చేస్తున్న దృశ్యం

రాయవరం: అయోధ్య రామమందిరంలో ప్రతిష్ఠ చేసే వెండి పాదుకలకు తొడిగేందుకు తయారు చేయించిన బంగారు కవచాలకు రాయవరం మండలం వెదురుపాక విజయదుర్గా పీఠంలో శుక్రవారం పూజలు నిర్వహించారు. అయోధ్య భాగ్యనగర్ సీతారామ ఫౌండేషన్ అధ్యక్షుడు చల్లా శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో తీసుకువచ్చిన బంగారు కవచాలను పీఠాధిపతి గాడ్ సమక్షంలో సీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తుల వద్ద ఉంచి పూజలు చేశారు. అనంతరం భక్తులు రామపాదుకా బంగారు కవచాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు, పీఆర్వో బాబి, విజయదుర్గా సేవా సమితి ప్రతినిధులు గాదే భాస్కర నారాయణ, సత్యవెంకట కామేశ్వరి, బలిజేపల్లి రమ, పెద్దపాటి సత్యకనకదుర్గ పాల్గొన్నారు.

నేడు భీమేశ్వరాలయంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



ద్రాక్షారామ భీమేశ్వరాలయ ప్రాంగణంలో వాటర్ ప్లాంట్

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ జల ప్రసాదం (వాటర్ ప్లాంట్) ప్రారంభించనున్నారు. శుక్రవారం ఆలయ ఈఓ పితాని తారకేశ్వరరావు విలేకరులకు ఈ విషయం చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన దివీస్ లేబొరేటరీస్ సౌజన్యంతో దీనిని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

టీడీపీ-జనసేన నేతల సమావేశం

మండపేట: ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం ద్వారా వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. స్థానిక బాబు అండ్ బాబు కన్వెన్షన్ హాలులో ఇరు పార్టీల నేతలు సమావేశమై, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పేదల అభ్యున్నతికి విజన్ ఉన్న నాయకులన్నారు. టీడీపీ అమలాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి గంటి హరీష్ మాధుర్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ, రెండు పార్టీల నాయకులు పాల్గొన్నారు.